పత్రికాప్రకటన కాకినాడ, 20.11.2018

రైతు సంక్షేమం, భూమి భద్రతలు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ సేవా పోర్టల్ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను కోరారు.

మంగళవారం మద్యాహ్నం గుంటూరు జిల్లా, ఉండవల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన రాష్ట్ర స్థాయి భూసేవ ప్రారంభోత్సవ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థ ద్వారా తిలకించారు. అలాగే ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రజల నుద్దేశించి చేసిన ప్రసంగాన్ని ఆలకించారు. భూధార్ పోర్టల్ ద్వారా భూమికి సంబంధించిన లావాదేవీలు, సేవలను కంప్యూటర్, మొబైల్ ద్వారా పొందే సదుపాయం గురించి రైతులు, భూమి యజమానులు అందరికీ తెలిసేలా జిల్లాలో అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా జిల్లా అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున, డిఆర్ఓ ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి, సర్వే, భూరికార్డుల శాఖ ఏడి నూతన్ కుమార్, సెక్షన్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)